క్లుప్తంగా

భూములు పరిశీలన

ముదిగొండ: మండలంలోని గంగారం రెవెన్యూపరిధిలో ఇసుక మేటలు వేసిన భూములను రెవెన్యూ, మైనింగ్, వ్యవసాయశాఖ, ఇరిగేషన్‌శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. గంగాపురం రెవెన్యూపరిధిలోని భూమిలో ఇసుక మేట వేసిందని ఇసుకను తొలగించటానికి అనుమతులు ఇవ్వాలని రైతులు మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవడంతో వివిధ శాఖల అధికారులు ఆ భూములను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఏఓ మందుల రాధ, మైనింగ్, ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



నియామక పత్రాలు అందజేస్తున్న సౌజన్య

సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం పార్లమెంట్ మహిళ కాంగ్రెస్ అమర జహ, జిల్లా అధ్యక్షురాలు సౌజన్య తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ మహిళా సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ముందుగా సత్తుపల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ మహిళా అధ్యక్షులను నియమించారు. సత్తుపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా కనపర్తి కుమారి, పట్టణ అధ్యక్షురాలిగా బొంతు సరోజ, వేంసూరు మండల అధ్యక్షురాలిగా కిన్నెర భూలక్ష్మిలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాల్మన్‌రాజు, మండల అధ్యక్షుడు శివవేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పారావు, చంద్రశేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణకుమారి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హుస్సేన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట ధర్నా

వైరా: అమరావతి గ్రీన్‌ఫీల్డు హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం పెంచాలని డిమాండ్ చేస్తూ వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు హనుమంతరావు, రమేష్, నగేష్, రవి, లక్ష్మయ్య, సురేష్, పుల్లయ్య, నాగేశ్వరరావు, నాగయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన..

ముదిగొండ: మున్నేరు పరివాహక ప్రాంతంలో కోతకు గురైన భూములకు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దమండవలో రైతులు శుక్రవారం ఆందోళన చేశారు. నష్టపరిహారం అందించిన తరువాతనే పోలంపల్లి వద్ద డ్యామ్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరారు. మరమ్మతులు చేపట్టడానికి పెద్దమండవకు వచ్చిన పొక్‌లెయిన్, యంత్రాలను అడ్డుకున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిరరూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీడీఓ సీలార్ సాహెబ్ కోరారు. శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 1, 2వ వార్డుల్లో, సిరిపురం గ్రామంలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ విజయమ్మ, ఇక్బాల్, సర్పంచ్ పెద్ద బుచ్చయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

బోనకల్: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మానవ హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పున్నం చందర్, డాక్టర్ బొడ్డపాటి దాసు మాట్లాడుతూ.. మహిళల హక్కులు, చట్టాలలో వారికి కల్పించిన సెక్షన్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ జిల్లా అడ్వైజర్ యశోద, ఏపీఎం పద్మలత తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

సత్తుపల్లిటౌన్: గుండె జబ్బులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. మితిమీరిన వ్యాయామం చేసినప్పుడు, వేగంగా పరిగెత్తినప్పుడు గుండె సాధారణ పనితీరు అకస్మాత్తుగా గతి తప్పుతుందని దీనిని సడన్ కార్డియాక్ అరెస్ట్ అంటారని వివరించారు. ఈ సమావేశంలో భాగ్య హెల్త్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ సరిన్, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, కోఆర్డినేటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ సాధన దీక్షకు తరలిరండి

కల్లూరు: ఈ నెల 30న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షకు తరలిరావాలని ఆర్యవైశ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ ఆర్యవైశ్య రాజకీయ కమిటీ చైర్మన్ పసుమర్తి చందర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యులందరూ దీక్షను జయప్రదం చేయాలన్నారు.

అభివృద్ధి పథంలో కల్లూరు సొసైటీ

- రైతులకు అన్నివిధాలా సాయం
- ప్రజలకు చేయూత
- నూరుశాతం రుణాల వసూలు

కల్లూరు: కల్లూరు సహకార సంఘం ఏర్పడిన దగ్గర నుంచి రైతులకు రుణాలు అందజేస్తూ.. ఎరువులు, విత్తనాలు విక్రయిస్తూ, ధాన్యం సేకరిస్తూ సొసైటీ ప్రగతి బాటలో పురగమిస్తూ ప్రజా, రైతు సేవలో తరిస్తుంది. దీంతో లాభాల బాటలో ముందుకు సాగుతుంది కల్లూరు సొసైటీ.

దినదినాభివృద్ధి చెందుతూ..

1959లో అతి కొద్ది మందితో ఏర్పడిన ఈ సొసైటీ.. ప్రస్తుతం 13 మంది డైరెక్టర్లు, 3,500 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో రుణాలు పొందినవారు 1,550 మంది ఉండగా.. వారికి స్వల్పకాలిక రుణాల కింద రూ.6.45 కోట్లు, మధ్య కాలిక రుణాల కింద రూ.2.45 కోట్లు అందించారు. మధ్య కాలిక రుణాలలో డైరీ ఫామ్‌లు, టూవీలర్ల రుణాలు ఉన్నాయి. 2022–23 ఏడాదికి సంబంధించి రూ.6.45 కోట్ల టర్నోవర్‌తో నడుస్తుంది.

● 2022–23 ఏడాదికి సంబంధించి ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,02,050 క్వింటాళ్ల ధాన్యం సేకరించగా.. రూ.33.67 లక్షలు కమిషన్ రూపంలో ఆదాయం వచ్చింది. రబీ సీజన్‌లో 63,450 కింటాళ్ల ధాన్యం సేకరించగా కమిషన్ రూపంలో రూ.21 లక్షల ఆదాయం వచ్చింది. ప్రతి ఏటా రూ.కోటి విలువైన ఎరువులు, విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది కల్లూరు సొసైటీ లాభాల పరంగా రూ.32.34 లక్షలతో ముందంజలో ఉంది.



కల్లూరు సొసైటీ కార్యాలయం



సొసైటీ నూతన భవనం

నూతన భవన నిర్మాణానికి నిధులు..

కల్లూరు సొసైటీ ఏర్పడినప్పటి నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతుండడంతో చైర్మన్ బోబోలు లక్ష్మణరావు చొరవతో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నూతన భవనానికి నాబార్డు నుంచి రూ.68 లక్షలు మంజూరు చేయించగా.. సొసైటీ మరో రూ.12 లక్షలు కలిపి రూ.80 లక్షలతో నూతన సొసైటీ భవనం, 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. త్వరలో నూతన భవనం ప్రారంభోత్సవం కానుంది. కల్లూరు సొసైటీ అభివృద్ధి బాటలో ఉండేందుకు చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు సమన్వయంగా వ్యవహరిస్తూ కృషి చేస్తున్నారు.

ఎమ్మెల్యే సహకారంతో..



సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రకు ప్రత్యేక కృతజ్ఞతలు. సొసైటీకి సొంత భవనం లేకపోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ మేరకు ఆయన నాబార్డు నుంచి నిధులు మంజూరు చేయించడంతో.. నూతన భవనం, గోదాముల నిర్మాణాలు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

– బోబోలు లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్

రుణాలు సకాలంలో చెల్లించాలి..



సొసైటీలో 1,550 మంది రైతులకు స్వల్పకాలిక, మధ్య కాలిక రుణాలు రూ.8.90 కోట్ల మేరకు ఇవ్వడం జరిగింది. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలి. మా సొసైటీ ప్రస్తుతం ఈ ఏడాది రూ. 32.34 లక్షల ప్రాఫిట్‌లో ఉంది.

– బీరవల్లి శ్రీనివాసరావు, సీఈఓ

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ఎర్రుపాలెం: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

ఎర్రుపాలెం/ముదిగొండ: మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామంలో ఎన్‌ఆర్‌ఐ వేమిరెడ్డి వెంకటరెడ్డి వితరణతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని లింగాల కమల్‌రాజ్ దాత వేమిరెడ్డి వెంకటరెడ్డి, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవితలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అదే విధంగా ముదిగొండ మండలంలోని ఖానాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్, మహాత్మాగాంధీ, పూలే విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఖానాపురం, పమ్మి గ్రామాల్లో పలు పార్టీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి భారీగా కమల్‌రాజు సమక్షంలో చేరారు. అనంతరం పమ్మిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ భవన నిర్మాణ దాత, ఎన్‌ఆర్‌ఐ వేమిరెడ్డి వెంకటరెడ్డి వితరణను అభినందించారు. సర్పంచ్ శీలం జయలక్ష్మిని సర్పంచ్ సీటులో కూర్చొబెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మొగిలి అప్పారావు, సంక్రాంతి కృష్ణారావు, శీలం వెంకటరెడ్డి, అనుమోలు సాంబశివరావు, ఇనపనూరి భాస్కర్, శెట్టిపల్లి మదన్‌రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, కుడుముల మధుసూదన్‌రెడ్డి, కొండెపాటి సాంబశివరావు, దేవరకొండ రవి, నాగ మల్లేశ్వరావు, కోట లోకేశ్వరరావు, యరమల కృష్ణారెడ్డి, పొట్టపింజర చిట్టిబాబు, కోట శ్రీనివాసరావు, సూరానేని రామకోటేశ్వరరావు, ఎంపీపీ హరిప్రసాద్, జెడ్పీటీసీ దుర్గ, మేడేపల్లి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, రైతుసమితి మండల కన్వీనర్ ప్రసాద్, డైరెక్టర్లు వీరారెడ్డి, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అందరికీ ఇవ్వాలి

కల్లూరు: నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, తల్లాడ మండలాలకు చెందిన మహిళలు ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నియోజకవర్గంలో 1100 దళితబంధు యూనిట్లు మంజూరు కాగా.. ఇప్పటి వరకు ఒక్క లబ్ధిదారుడిని కూడా ఎంపిక చయకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, కిరణ్‌కుమార్, వెంకటేశ్వరరావు, సురేష్, అప్పారావు, కోటేశ్వరరావు, పూర్ణచందర్‌రావు, ముత్తారెడ్డి, దామోదరరావు, సత్యనారాయణరెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా



కొణిజర్ల: ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొణిజర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశ పెట్టిన దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, రైతు రుణమాఫీ పథకాలను అర్హులైన నిరుపేదలందరికీ వర్తింపజేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ రామారావు, కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు చందర్ నాయక్, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, రేణుక, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులే లక్ష్యం

వైరా: మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తెలిపారు. వంద శాతం రాయితీతో పంపిణీ చేసిన చేప పిల్లలను శుక్రవారం ఆయన వైరా రిజర్వాయర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందలాది మంది మత్స్యకార్మికులు వైరా రిజర్వాయర్‌పై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, చేపల సొసైటీ చైర్మన్ ఎస్.కే.రహీం, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, నాయకులు షేక్ లాల్‌మహ్మద్, కృష్ణార్జునరావు, సైదులు, విశ్వేశ్వరరావు, రామారావు, నాగేశ్వరరావు, బీబా, సురేష్, సతీష్ పాల్గొన్నారు.



రిజర్వాయర్‌లో చేపపిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే రాములునాయక్

మేరీ మిట్టీ.. మేరీ దేశ్ కార్యక్రమం



మధిర: మట్టిని సేకరిస్తున్న తపాలా సిబ్బంది

మధిర/ఎర్రుపాలెం: తపాలా శాఖ ఆధ్వర్యంలో మధిరలోని మడుపల్లి, ఎర్రుపాలెంలోని మీనవోలు గ్రామాల్లో శుక్రవారం మేరీ మిట్టీ – మేరీ దేశ్ కార్యక్రమం జరిగింది. స్వాతంత్య్ర సమరయోధులు పుట్టిన గ్రామంలోని మట్టిని సేకరించి ఢిల్లీలోని కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని మధిర సబ్ పోస్టుమాస్టర్ ఆర్ నారాయణ, మడుపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివరాజు శ్రీనివాసరావు, మధిర పోస్టల్ ఇన్స్పెక్టర్ వేము బాజీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడుపల్లి గ్రామంలో తొగరు పుల్లమ్మ, సుబ్బమ్మ, నకులూరి లక్ష్మమ్మ తదితర స్వాతంత్య్ర సమరయోధులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లినగరం, జిలుగుమాడు, బనిగండ్లపాడు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు సమాజ భాగస్వామ్యం, సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ దొడ్డా హైమావతి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సుభాష్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్తూరు ప్రభాకర్‌రావు అధ్యక్షతన ఖమ్మంజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిత్తలూరి ప్రసాద్ అభినందన కార్యక్రమం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, సుబ్బారెడ్డి, సాంబశివరావు, ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో వైద్య శిబిరం

సత్తుపల్లిరూరల్: సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు, జేవీఆర్ ఓసీ పీఓ ఎస్.వెంకటాచారి ఆదేశంతో శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సింగరేణి వైద్యాధికారి నర్సింహారావు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.శిరీష, సంక్షేమ అధికారి దేవదాస్, జేవీఆర్ ఓసీ డిస్పెన్సరీ వైద్య సిబ్బంది శ్రీధరణి, ఆషాబేగం, ఎంఎస్ చారి, జె.శ్రావణ్ పాల్గొన్నారు.

దాడులను అరికట్టండి

సత్తుపల్లిటౌన్: మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి అన్నారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, శరత్, ప్రసాద్, రాఘవులు, దుర్గా, అలివేలు, సురేష్, రామచంద్రరావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక

వైరా: వైరాలోని పలు ఆటో యూనియన్‌లకు చెందిన నాయకులు కార్యకర్తలు శుక్రవారం వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్డునుంచి కమ్మ వారి కల్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాణాల వెంకటేశ్వర్లు, ముళ్లపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, కొత్త వెంకటేశ్వర్లు, మాదినేని ప్రసాద్, వనమా వెంకటేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వితరణలు వెల్లువ..

ఆర్థిక సాయం



నగదును అందజేస్తున్న యువభారత్‌శక్తి ఫౌండేషన్ సభ్యులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణానికి చెందిన మోదుగు ప్రవీణ్ – శాంతిస్వరూపల ఏడురోజుల బాబు బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సత్తుపల్లి యువ భారత్ శక్తి ఫౌండేషన్ అందరి సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా రూ.50వేలు ఫండింగ్ చేసింది. ఈ మొత్తాన్ని శుక్రవారం ఫౌండేషన్ ముఖ్య సభ్యులు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కె.క్రాంతి, ఎస్‌కే బాజీ, లక్ష్మణ్, జిన్ని, యువభారత్‌శక్తి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నీచర్..

మధిరరూరల్: మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలకు చింతల రాంబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగేశ్వరరావు శుక్రవారం ఫర్నీచర్ వితరణగా అందజేశారు. మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే గ్యాస్ స్టవ్, సిలిండర్‌ను గ్రామ సర్పంచ్ మునగా వెంకట్రావమ్మ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగార్జునరావుకు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ దేవిశెట్టి భాస్కరరావు వంట గిన్నెలు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రత్నకుమారి, రేణుకమ్మ, ఉపాధ్యాయులు సంధ్యాలక్ష్మి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ గ్లాసులు..

వైరారూరల్: మండలంలోని గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాలలోని 101 మంది విద్యార్థులకు అమరనేని అప్పారావు తన కుమారుడు విజయకృష్ణ జ్ఞాపకార్థం రాగి జావా తాగేందుకు స్టీల్ గ్లాసులను వితరణగా అందజేశారు. దాత అప్పారావు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆట వస్తువులు..

పెనుబల్లి: సప్తపది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగుల కేంద్రానికి ఆటవస్తువులు వితరణగా అందజేశారు. క్లబ్ సభ్యులు నాళ్ల జయరాం ఇచ్చిన ఆర్థిక సాయంతో పెనుబల్లి ప్రైమరీ స్కూల్‌లోని వికలాంగుల కేంద్రానికి ఆటవస్తువులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు జయరాం, అబ్దుల్ సలాం, సుబ్బారావు, రామారావు, బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు పంపిణీ

వేంసూరు: తెలంగాణ ప్రభుత్వం అందించిన రుణమాఫీలో రుణాలు మాఫీ అయిన రైతులు లచ్చన్నగూడెం సొసైటీలో తిరిగి పంట రుణాలను శుక్రవారం సొసైటీ చైర్మన్ గండ్ర సోమిరెడ్డి రుణాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలో 676 మంది రైతులకు రూ.2,02,64,377 రుణమాఫీ అయ్యిందని, వీరిలో 277మంది రైతులకు 1,30,82,794 వ్యవసాయ రుణాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ పుచ్చాకాయల నాగేశ్వరరావు, డైరెక్టర్ నల్లగుండ్ల అంజిరెడ్డి, సీఈఓ ఎర్రగోపి, స్టాఫ్ అసిస్టెంట్ అప్పారావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



శిక్షణ పొందిన మహిళలతో శిక్షకులు

వైరారూరల్: మహిళలు జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో అందజేసిన కుట్టు మిషన్ శిక్షణను ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సంస్థ డైరెక్టర్లు రాధాకృష్ణ, జాస్మిన్, ప్రెసిడెంట్ రజియా బేగం అన్నారు. మండలంలోని జింకలగూడెం గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో రెండు నెలలుగా మహిళలకు నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ పూర్తయిన సందర్భంగా శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శైలజ, శిక్షకురాలు ఈపూరి ఆదిలక్ష్మి, శాంతి, సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య, ముస్తఫా, కమల తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడను కలిసిన ఏఎంసీ చైర్మన్



వైరా ఏఎంసీ చైర్మన్ మోహన్‌రావును సత్కరిస్తున్న రాష్ట్ర రవాణా శాఖా మంత్రి అజయ్‌కుమార్

వైరా: వైరా ఏఎంసీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన పసుపులేటి మోహన్‌రావు శుక్రవారం ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీతారాములు, నాయకులు కృష్ణార్జునరావు, విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలిగా భూలక్ష్మి

వేంసూరు: మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా వేంసూరు గ్రామానికి చెందిన కిన్నెర భూలక్ష్మిని నియమించారు. శుక్రవారం నియమక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండల అధ్యక్షులు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, ఇజ్జగాని మధు అందించారు.

కాంగ్రెస్‌దే అధికారం

సత్తుపల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ గాదె చెన్నారావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు, కమల్‌పాషా, మురళీరెడ్డి, సందీప్‌గౌడ్, శ్రీనివాసరావు, సత్యం పాల్గొన్నారు.

కులమతాలను పెంచి పోషిస్తుంది పాలకులే..



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కల్లూరు: పాలకవర్గాలు తమ స్వప్రయోజనాల కోసం సమాజంలో కుల, మతాలను పెంచి పోషిస్తున్నారని సీపీఐ, (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు వెంకన్నలు పేర్కొన్నారు. కల్లూరులో శుక్రవారం ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, శ్రీనివాసరావు, ప్రజాపంథా డివిజినల్ నాయకులు లాజరు, మల్యాద్రి, ఇఫ్టూ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

కల్లూరురూరల్: దళితుల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన దళిత బంధుపై అసత్య ప్రచారాలు మానుకోవాలని బీఆర్‌ఎస్ దళిత నాయకులు మేకలకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, సింగిసాల ప్రసాద్, అర్లప్ప కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దళిత బంధుపై కాంగ్రెస్ నేత కొండూరి సుధాకర్ ఆధ్వర్యంలో కల్లూరులో రాస్తారోకో నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ప్రసాద్, కాంతారావు, విజయరావు, వీరయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముతావలీని తొలగించాలని నిరసన

మధిర : పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ముకరంజాహి మస్జీద్ ముతావలీని తొలగించాలని పట్టణం, మండల పరిధిలోని ముస్లింలు శుక్రవారం నిరసన తెలిపారు. ముంబైకి చెందిన వ్యక్తి మోసపూరితంగా వక్ఫ్ బోర్డు నుంచి పదవి తెచ్చుకొని మస్జీద్ స్థలాలు అమ్మాలని చూస్తున్నాడని ఆరోపించారు. ఇకనైనా ఈ ప్రాంత ముస్లింలకే అప్పగించడమేకాక తప్పుడు పత్రాలతో కోర్టును నమ్మించి అధికారులపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని తొలగించాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి



చింతకాని: తహసీల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఆశా కార్యకర్తలు ఆయా మండలాల్లో సమ్మె చేపట్టారు. శుక్రవారం నాటికి ఆ సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

గణనాథుడికి ప్రత్యేక పూజలు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని కృషిబైపాస్‌రోడ్‌లోని గణనాథుడిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎస్‌కే రఫీ, బెల్లంకొండ రాము, గజ్జెల శ్రీను, పంతంగి సాంబశివరావు, ఎల్ఐసీ సత్యనారాయణ, కొవ్వూరు రామారావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం..



పెనుబల్లి పాత బస్తీలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

పెనుబల్లి: పెనుబల్లి పాతబస్తీలోని భక్తులు వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు, ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

శ్రీప్రసన్నగణపతి లడ్డూ రూ.4.61 లక్షలు



లడ్డూతో అజయ్‌కుమార్, భక్తులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీ ప్రసన్న గణపతి క్షేత్రంలో నిర్వహించిన నవరాత్రోత్సవాల సందర్భంగా మహాగణపతి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పట్టారు. నిమజ్జనం సందర్భంగా గురువారం అర్ధరాత్రి వరకు వేలం పాట సాగగా, లడ్డూను రూ.4.61 లక్షలకు మట్టా అజయ్‌కుమార్ దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు కూసంపూడి శ్రీనివాసరావు, గాదిరెడ్డి రాంబాబురెడ్డి, కొత్తూరు ప్రభాకర్‌రావు, సింగిరాజు రవిరాజు, గండ్ర నరేందర్‌రెడ్డి, దారా ఏకాదశి మూర్తి, కంచర్ల రవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మసీద్‌రోడ్డులోని గణపతి లడ్డూను పల్లెల రాకేష్ రూ.45వేలకు, మరో లడ్డూను యాసిన్ మిత్రబృందం రూ.37వేలకు, శ్రీకృష్ణమందిరం గణపతి లడ్డూను చల్లా వెంకటేశ్వరరావు రూ.45వేలకు, జూపల్లి కంటి ఆస్పత్రిరోడ్డులోని గణపతి లడ్డూను కావేరి నర్సింహారావు రూ.32వేలకు, బైపాస్‌రోడ్డు ముత్యాలమ్మగుడి వద్ద గణపతి లడ్డూను జీ.కే.రెడ్డి రూ.28వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గుంజా వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, మట్టా ప్రసాద్, నవ్య శ్రీను, వెంకటేశ్వరరావు, మల్లూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

లడ్డూ.. రూ.1.56 లక్షలు

మధిర: మండలంలోని దెందుకూరు గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా.. ఏర్పాటు చేసిన లడ్డూని రూ.1.56 లక్షలకి వేలంపాటలో గ్రామానికి చెందిన కోట కిరణ్ దక్కించుకున్నారు. దెందుకూరు శ్రీ బాల గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు నిర్వహించటం ఈ ఏడాదికి 38 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 38 కేజీల లడ్డు ఏర్పాటు చేయడం విశేషం.